రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

# వచ్చే ఎన్నికలలోనూ ఆదరించండి



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పరిగి మండలం చిగురాల్ పల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ కుటుంబం చిన్న రేకుల టాయిలెట్ గదిలో నివసిస్తున్నారని పత్రికల్లో వచ్చిన వార్తలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి గురువారం ఘనంగా గృహప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. లబ్ధిదారులు మాట్లాడుతూ... ఇంత కాలం కష్టాల్లో జీవించాం.. ఇప్పుడు మా పిల్లలకు సురక్షితమైన ఇల్లు కల్పించిన ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందజేస్తూ, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. పరిగి నియోజకవర్గానికి సంబంధించిన రూ.110 కోట్ల కరెంట్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని చెప్పారు. రైతులకు సంవత్సరానికి రూ.12,000 చొప్పున రైతు భరోసా కింద త్వరలో తొలి విడతగా రూ.6,000 నేరుగా ఖాతాల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.



మునీరాబాద్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

## హైందవ ధర్మ సంరక్షకుడు శివాజీ

**ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**ఎంపి ఈటల రాజేందర్ పిలుపు**

**మేడ్చల్, ఫిబ్రవరి 19. ప్రభాతవార్త :** భారత దేశంలో హైందవ ధర్మాన్ని కాపాడేందుకు శివాజీ చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగలుల దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎదురించిన ధీరుడని అన్నారు. పరాయి పాలకుల చెర నుండి భారత జాతిని కాపాడటంలో ఆయన చేసిన త్యాగం, పోరాడిన యుద్ధం గురించి

# భూ బకాసురులు

## పెంజర్లలో పంచాయతీ భూమికి ఎసరు

**10 గుంటల పంచాయతీ భూమి అమ్మేయటానికి రంగం సిద్ధం**

**రూ.కోటి విలువైన భూమిపై కన్నేశారు : ఉపసర్పంచ్**

**రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ బోర్డు**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** అక్రమార్కుల ఆగడాలకు అంతూ పొంతూ ఉండటం లేదు. ఆకాశమే హద్దుగా దోపిడీ వ్యవహాలను యథేచ్ఛగా కానిచ్చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం అలసత్వాన్ని ఆసరాగా తీసుకుని ఏకంగా కోట్లాది రూపాయలు విలువచేసే సర్కారు స్థలాలనే కైంకర్యం చేస్తున్నారు. సరిగ్గా ఈ తరహా వ్యవహారం తాజాగా షాద్‌నగర్ పరిధిలోని పెంజర్లలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. ఎన్నో ఏళ్ల క్రితం వెంచర్ చేసి అందులో 10శాతం గ్రామపంచాయతీ స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించగా, విలువైన ఆ భూమిపై కొందరు అక్రమార్కులు కన్ను వేశారు. వెంచర్ ప్లాన్ మార్చి ప్లాటుగా చూపించి దాదాపు 10 గుంటల పైచిలుకు భూమిని అమ్మేందుకు రంగం సిద్ధం చేశారు.

ఈ అక్రమాన్ని గమనించిన కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెద్ద ఎత్తున మండల తహసిల్దార్ రవీందర్‌రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాన్ని తప్పుదారి పట్టించి అమ్ముకోవాలని చూస్తున్నారని, దీనికి రిజిస్ట్రేషన్ కూడా సిద్ధమైందన్న సమాచారం తమ వద్ద పక్కాగా ఉందని వివరించారు. దీనిని అడ్డుకోవాలని ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం రంగంలోకి దిగడంతో సెక్రటరీ గౌస్ సదరు వెంచర్ భూమిలో ప్లాటుగా మార్చిన వైనంపై పరిశీలించి పాలకవర్గం ఒత్తిడితో అక్కడ ప్రత్యేక సూచిక బోర్డును గ్రామపంచాయతీ స్థలంగా పాతించారు.

కోటి రూపాయలకు పైగా విలువ చేసే సుమారు 12 గుంటల గ్రామపంచాయతీ స్థలాన్ని విక్రయించేందుకు ఓ మాఫియా ప్రయత్నిస్తోందని ఉపసర్పంచ్ శాంతన్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. తనతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ, కాటం రమాదేవి, డి.మహబూబ్ జి, కే వసంత చారి, రాముసంట్ల రాములు, షేక్ హార్బల్, మంద మాధవి, ఏ మాధవి, శారద, గ్రామ కార్యదర్శి గౌస్,



పంచాయతీ భూమి ఆక్రమణ ప్రయత్నాలపై ఫిర్యాదు చేస్తున్న పాలకవర్గ సభ్యులు

గ్రామ పెద్దలు మంద శీను, కావలి శేఖర్, వన్ని జంగయ్య, షమియోద్దీన్‌తదితరులు కలిసి తహసిల్దార్ రవీందర్ రెడ్డి కి లికిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి తెలిపారు.

**లేఔట్ ప్లాన్ చేంజ్..**

సిల్వర్ ఫ్రైడ్ వెంచర్‌లో పాత గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం ఉన్న 10 గుంటల భూమికి సంబంధించిన లేఔట్ పాత ప్లాన్‌లో గ్రామపంచాయతీ స్థలంగా చూపించారని,



ప్లాట్లుగా మార్చిన పంచాయతీ భూమి ఇదే (ఇన్‌సెట్) పంచాయతీ భూమికి సబంధించిన మ్యాప్



కబ్జాదారులు కన్నేసిన పంచాయతీ స్థలంలో హెచ్చరిక బోర్డు పాతించిన ఉపసర్పంచ్ తదితర బోర్డు సభ్యులు

ఆ తర్వాత సృష్టించిన మరో లేఔట్ కాపీలో కొత్తగా ప్లాట్లను చూపించి వాటిని విక్రయించేందుకు ల్యాండ్ మాఫియా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే పక్క సమాచారాన్ని సేకరించిన గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది వార్డు సభ్యులు మెజార్టీ పాలకవర్గం ఇప్పుడు ఫిర్యాదుకు సిద్ధమైంది. సంబంధిత స్థలంలో సూచిక బోర్డులు పాతించారు.

# స్వగృహ స్వప్నం సాకారం

**మార్చి మొదటి వారంలో డబుల్ బెడ్ రూముల పంపిణీ..**

**తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనకు అధికారుల పరుగులు**



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఒక ప్రభుత్వం నిర్మించింది కానీ పంచలేదు.. మరో ప్రభుత్వం ఇప్పటిదాకా స్పందించలేదు.. దీనితో భారీ ఎత్తున రెండు పడకల ఇల్లు నిర్మించినప్పటికీ అందుకోలేని పరిస్థితి లబ్ధిదారులది. ఇక ఎలాంటి జాప్యం లేకుండా వారికి ఇంటిని ఇవ్వాలి.. వారి స్వప్నాలను సాకారం చేయాలి అన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగంలోకి దిగారు. ఇంతకుముందే అక్కడ మురుగు కాల్వ పనులు, తాగునీటి పనులు, విద్యుత్ సమస్యలు, ఇతర మరమ్మతు నిమిత్తం నిధులు అందజేసిన ఆయన గురువారం పనులను పరిశీలించారు. మార్చి మొదటి వారం కల్లా లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందని, ఈ లోపే ఇక్కడ మిగిలిపోయిన కార్యక్రమాలు అన్నిటిని పూర్తిచేసి సంసిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

షాద్‌నగర్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో మొదలై అప్పుడే పూర్తయింది. అయితే ఇక్కడ మిగతా మరమ్మతులు పనులు పూర్తి చేయడంలో జరిగిన జాప్యం, ఆ తరువాత ఎన్నికలు రావడంతో గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్ధిదారుల ఎంపిక జరిగినప్పటికీ పంపిణీ జరగలేదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చిన అప్పటి మంత్రి కేసీఆర్ కొద్ది మందికి మాత్రమే పట్టాలు ఇచ్చారు. మిగతా వారికి ఎన్నికల తర్వాత ఇవ్వాలని నిర్ణయించారు. కానీ అన్యూహ్యంగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం, ఇక్కడ కూడా ఎమ్మెల్యేగా ఉన్న అంజయ్య యాదవ్ ఓటమికి గురి కావడంతో ఇల్లు పంపిణీ ఆగిపోయింది.

**రంగంలోకి వీర్లపల్లి..**

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ ఇక్కడ కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, చాలా ఇండ్లు తలుపులు, కిటికీలు ఊడిపోయి శిథిలావస్థకు చేరడం, తాగునీటి వ్యవస్థ లేకపోవడం తదితర సమస్యలను అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇక్కడ సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు. గత ఏడాది నుంచి పనులు కొనసాగుతున్నాయి. గత ఏడాది చివరలో ఇక్కడ తాగునీటి వ్యవస్థను కూడా ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఆ పనులన్నీ చివరి దశలో ఉన్నాయి. మార్చి లోపు కచ్చితంగా పనులు పూర్తి చేయటానికి కృషి చేస్తున్నారు.

# నెట్టింట్లో .. నకిలీ వెబ్‌సైట్లు

**సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో సైబర్ కేటుగాళ్ల మాయాజాలం**

**బ్యాంకింగ్ వివరాలు, ఒటిపి రాబట్టి క్షణాల్లో ఖాతాలు ఖాళీ**

**ప్రజలకు సిపి సజ్జనార్ కీలక అలర్ట్**

**గూగుల్‌లో ప్రమాదకర లింక్‌లను క్లిక్‌చేయవద్దని హెచ్చరిక**



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఇంటర్‌నెట్ సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా కీలక వివరాలు వెల్లడించారు. ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం సర్వసాధారణంగా జరుగుతుందని, అయితే.. ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోందని తెలిపారు. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలన్నారు. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈవో) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ పోర్టల్స్, బ్యాంకులు, ప్రముఖ ఈకామర్స్ సంస్థల పేర్లతో అచ్చం అసలైన వాటిని పోలి ఉండే 'ఫిషింగ్' వెబ్‌సైట్లను సృష్టిస్తున్నాయని తెలిపారు. వీటిని సెర్చ్ రిజల్ట్‌లో అగ్రస్థానంలో ఉండేలా జాగ్రత్త పడుతున్నాయని, వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్ల కోసం లేదా పేమెంట్ సర్వీసుల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ లింకులు పైన కనిపిస్తాయని తెలిపారు. అవి నిజమేనని నమ్మి క్లిక్ చేయగానే సైబర్ గ్యాంగ్ మోసం మొదలవుతుందని సూచించారు.

**వివరాలు ఇచ్చారో.. విలవిలలాడాల్సిందే!**

ఈ నకిలీ వెబ్‌సైట్లలోకి వెళ్లిన వెంటనే వ్యక్తిగత వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు లేదా బ్యాంకింగ్ వివరాలను నమోదు చేయమని అడుగుతారని చెప్పారు. ఒకసారి మీరు ఆ సమాచారాన్ని ఇస్తే, క్షణాల్లో సంబంధిత వ్యక్తి ఖాతా ఖాళీ చేస్తారని తెలిపారు. దీంతోపాటు విలువైన డాక్యుమెంట్లను కూడా చోరీ చేసి 'ఐడెంటిటీ థెఫ్ట్'కు పాల్పడే అవకాశం ఉందని సిపి హెచ్చరించారు.

**రక్షణ మార్గాలు ఇవే...**

యూఆర్ఎల్ చెక్ చేయాలి. వెబ్‌సైట్ అడ్రస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలి. స్పెల్లింగ్ చిన్న తేడా ఉన్నా అది నకిలీదని గుర్తించాలి.

**నేరుగా టైప్ చేయాలి**

సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కంటే, అధికారిక వెబ్‌సైట్ చిరునామా తెలిస్తే నేరుగా అడ్రస్ బార్‌లో టైప్ చేయడం సురక్షితం.

**యూఆర్ఎల్ చెక్ చేయాలి**

వెబ్‌సైట్ అడ్రస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలి. స్పెల్లింగ్ చిన్న తేడా ఉన్నా అది నకిలీదని గుర్తించాలి. సెర్చ్ రిజల్ట్స్‌స్పాన్సర్డ్ లేదా అడ్ అని ఉంటే వాటిని క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు అప్రమత్తత అవసరం. ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయండి లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని సిపి సూచించారు.



కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న మహిళారైతు

# కరెంటు లేదు.. తాగటానికి నీళ్లు లేవు

**రైతు బజార్లో సమస్యలపై కలెక్టర్‌కు ఏకరవుపెట్టిన రైతులు**

**వికారాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రైతుల సౌకర్యార్థం రైతు బజారులో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని రైతు బజారు ను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, విక్రయదారులతో రైతు బజారులోని సమస్యల ం అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు అమ్ముతున్న ఓ మహిళా రైతును పలుకరించగా, తమకు విద్యుత్ సౌకర్యం లేదని, తాగు నీరు, మరుగుదొడ్ల సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**తక్షణం చర్యలు తీసుకుంటాం : కలెక్టర్**

కలెక్టర్ స్పందిస్తూ, వెంటనే రైతులకు తాగు, మరుగుదొడ్ల వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. రైతు బజారులో కూరగాయల రైతులు విక్రయించుకునేందుకు నిర్మించిన గచ్చులపై కాకుండా ఖాళీ ప్రదేశంలో ఎందుకు కూర్చొని విక్రయిస్తున్నారని, స్థానిక మార్కెట్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. దీంతో రైతులు కలుగజేసుకుని, గచ్చులలో తమకు స్థలం సరిపోవడం లేదని, విశాలంగా ఉండేలా నిర్మించాలని కలెక్టర్‌ను కోరారు. వేసవి, వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కనీస వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షపు నీరు రైతు బజార్ లోపలికి రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

# పర్యాటక కేంద్రంగా పరిగి

**రూ.12 కోట్లతో రిసార్ట్ నిర్మిస్తాం**

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** రానున్న కొద్ది రోజుల్లోనే రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేయనుందని, రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలియజేశారు. గురువారం ఆయన పరిగి నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు... పరిగి నుండి లక్నాపూర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించి, త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. లక్ష్ణాపూర్ ప్రాజెక్టులో ఇప్పటికే బోటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసామని, ఇంకా రెండు బోట్లను త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చి, రూ.12 కోట్లతో రిసార్ట్ నిర్మాణాన్ని చేపడుతున్నామని వెల్లడించారు.

పరిగి నియోజకవర్గాన్ని పర్యా టక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కుల్కచర్ల మండలంలోని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి రూ.100 కోట్ల ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, మంత్రి కొండా సురేఖ ని కోరినట్లు తెలిపారు. రూ.30 కోట్లను తొలి విడతగా మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

భక్తులకు మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశురాంరెడ్డి, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

చౌడపూర్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని నాయకులకు, కార్య కర్తలకు సూచించారు.

మున్సిపాలిటీ ఎన్నికల తర్వాత వడ్లకు బోనస్ నగదును రైతుల ఖాతాలో జమ చేశామని ఎమ్మెల్యే వివరించారు.



అన్నప్రసాద వితరణలో పాల్గొన్న సబిత

**చేవెళ్ల, జనవరి 19, ప్రభాతవార్త :** అన్ని దానాల కన్నా.. అన్నదానం చాలా గొప్పదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర దేవాలయం ఆవరణలో జాతరకు, దేవాలయానికి తరలి వచ్చిన భక్తులకు చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు ఆమె శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారులు మాజీ మంత్రిని వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ

## భక్తులకు సేవ చేయడం దైవానుగ్రహం

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నదానం.. మహా దానమని తెలిపారు. ఆకలితో అలమటించే వారికి అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్నదానం అత్యున్నత సేవ, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం మానవతని నిలబెడుతుందని అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు.

భారతీయ సంస్కృతిలో అన్నం పర బ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జాతరకు వచ్చిన భక్తులకు సేవ చేయడం దైవ అనుగ్రహంగా భావించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కొనసాగిస్తున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బేగరి నర్సింలు, నత్తి క్రిష్ణారెడ్డి, దండు సత్యం, తలారి యాదయ్య, జాహెద్, గొనె కరుణాకర్ రెడ్డి, శేరి రాజు, బిఆర్ఎస్ నాయకులు జూకన్నగారి జైపాల్ రెడ్డి, పెంజర్ల అనంత రెడ్డి, బేగరి అనిల్, రామాగౌడ్, కొటాల శంకరయ్య, కందవాడ మల్లేష్, దేవరంపల్లి నరహరి రెడ్డి, ఊరెళ్ల మాజీ సర్పంచ్ నర్సింలు, చాకలి క్రిష్ణ,మాధవరెడ్డి, పాల్గొన్నారు.

# కుష్టు బాధితులకు పునరావాసం

**ఎన్‌హెచ్‌ఆర్‌సి ప్రతినిధి డా. ప్రదీప్తా కుమార్ నాయక్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 :** కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులకు సంబంధించిన మానవ హక్కులు, వారికి అందుతున్న వైద్య సేవలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించే క్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) ప్రతినిధి డా. ప్రదీప్తా కుమార్ నాయక్ గురువారం రంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బాలాపూర్, లేమూరు ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ముందుగా ఆయా కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కుష్టు వ్యాధి బాధితుల పట్ల ప్రేమతో, సానుభూతితో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, వారి మానవ హక్కుల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన సూచనలు చేశారు. తదుపరి కుష్టు వ్యాధి బాధితులను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన బాధితుల వైద్య రికార్డులను పరిశీలించి, చికిత్స, పర్యవేక్షణ, పునరావాస చర్యలపై అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లెప్రసీ అధికారి డా. జాన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (లెప్రసీ) డా. పాపా రావు, కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. గీత, వైద్యాధికారులు డా. బాలమణి, డా. స్వరూప జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన, పారా మెడికల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వెంకటనారాయణను సన్మానిస్తున్న ఎంపిడిఒ అపర్ణ

## మండల ప్రత్యేక అధికారిగా వెంకటనారాయణ

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** షాబాద్ మండల ప్రత్యేక అధికారిగా రంగారెడ్డి జిల్లా పిడి. వెంకటనారాయణ గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసడ్డి, జూనియన్ అసిస్టెంట్ మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర**

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించే సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కల్పించుకొని సాగు చేయాలని షాబాద్ మండల వ్యవసాయఅధికారి దండెం విజయచంద్ర సూచించారు. షాబాద్ మండలపరిధిలోని నాగర్ కుంట గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య అధ్యక్షతనలో రైతులకు సేంద్రీయవ్యవసాయంపై అవగాహనసదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. నాగర్కుంట గ్రామంలో 125 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం కింద ఎంపిక చేశామని, వీరిలో రిసోర్స్ పర్సన్‌గా గ్రామ మహిళా రైతు శ్రీలతని ఎంపిక చేశామన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన ముడి పదార్థాలు, సహజంగా లభించే ఘనామూర్తం, జీవామృతం లాంటివి పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామానికి చెందిన 125 మంది రైతుల దగ్గర మట్టి నమూనాలు సేకరించడం జరిగిందని, వచ్చిన ఫలితాలను బట్టి వారికి భూసార పరీక్ష పలితాల కార్డ్‌ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వచ్చినప్పుడు భూపరీక్ష ఫలితాలను బట్టే సమతుల్యతలను పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. విరివిగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతిలో సహజంగా లభించే సహజ వనరులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరిగూడెం బుగ్గరాములు, వ్యవసాయ విస్తరణ అధికారి గాయత్రీ, గ్రామ రైతులు వెంకటయ్య, పెంటయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## పారా రోడ్ సైక్లింగ్ నేషనల్ చాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన ఆదిత్య మెహతా ఫౌండేషన్ అథ్లెట్లు


బహుమతులు అందుకున్న విజేతలు

**మేడ్చల్, ఫిబ్రవరి 19. ప్రభాతవార్త :** పారా రోడ్ సైక్లింగ్ నేషనల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ అథ్లెట్లు సత్తా చాటారు. మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో 2వ పారా రోడ్ సైక్లింగ్ పోటీలు ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా ఉన్న పారా సైక్లిస్టులు పాల్గొని అసాధారణ పట్టుదల, క్రీడా నైపుణ్యంతో ఏడు స్వర్ణ పథకాలు, ఒక రజతం, ఒక కాంస్యం పథకం సాదించారు. అన్షుమన్ (మహారాష్ట్ర), ఆర్షద్ (ఆంధ్రప్రదేశ్), పవన్ (ఆంధ్రప్రదేశ్), విశ్వ (గుజరాత్), సమీర్ (ఉత్తర ప్రదేశ్), యోగేష్ (మహారాష్ట్ర), ప్రశాంత్ (మహారాష్ట్ర)లు స్వర్ణ పథకాలు సాధించగా ఆర్యవర్ధన్ (తెలంగాణ) రజతం, ఆవిద్ (జమ్మూ కాశ్మీర్) కాంస్యం పథకాన్ని సాధించారు. విజేతలకు ఫౌండేషన్ ఫౌండర్ మెహతా పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**అత్తాపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త :**

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాజేంద్రనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మధుబన్ కాలనీ, దుర్గా నగర్, లక్ష్మి గూడా కాలనీ లలో 2.13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తా మని, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అ న్నారు. కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనంజయ్, నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సందడిగా అగ్రి యూత్ ఫెస్ట్

**అత్తాపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం అగ్రి యూత్ ఫెస్ట్ 2025-26" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవానికి డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ డా. రమణరావు, విస్తరణ సంచాలకులు డా. ఎం. యాకద్రి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డా. వేణు గోపాల్ రెడ్డి, పీజీ స్టడీస్ పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి రైతులు ఎక్కువగా మక్కువ చూపిస్తున్నారు


మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ అధికారి

**చేవెళ్ల ,జనవరి 19,ప్రభాతవార్త :** శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తే.. మామిడి సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాఖ ఎపిడి కిషన్ రావు అన్నారు. చేవెళ్ల డివిజన్ ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలోని రైతు చింపుల సత్యనారాయణ రెడ్డి మామిడి తోటలో గురువారం రైతులకు పూత, కాత దశలో తీసుకోవాల్సిన చర్యలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యాన శాఖ అధికారులు రైతులతో నేరుగా మాట్లాడారు. మామిడి తోటలే కాకుండా ఇతర పండ్ల రకాలను సాగు చేసే రైతులకు పూత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారుల సలహాలు తీసుకుని పండ్ల తోటల పెంపకానికి రైతులు ఎక్కువగా మక్కువ చూపిస్తున్నారని తెలిపారు. మామిడిని సాగు చేసే రైతులు తేలికపాటి దృఢమైన పాలియర్ చట్రం, ఎక్కువ మామిడి కాయలు నింపగల నెట్, పదునైన, మన్నిక గల బ్లేడ్, తక్కువ శ్రమతో జీడి పడని మామిడి కోతలు వంటి రకాలను రైతులు తెలుసుకోవాలన్నారు. అప్పుడే మామిడి సాగులో అధిక లాభాలను ఆర్జించవచ్చని రైతులకు సూచించారు. ఆకర్షణీయమైన మచ్చలు లేని బరువైన పళ్లు, పురుగుల మందు ఖర్చు లేకుండా మెరుగైన ధర, లాభాలు వచ్చేలా చూసుకునేలా అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని రైతులకు తెలిపారు. సమయం ఆదా పాటు రైతులకు ఖర్చులు కూడా తగ్గే అవకాశాలున్నాయని వెల్లడించారు. కెవికె రంగారెడ్డి జిల్లా శాస్త్రవేత్త శ్రీకృష్ణ, గ్రీన్ గ్లో టెక్నాలజీస్ ప్రతినిధి ప్రభు, ఎటిజిసి డైరెక్టర్ శశిధర్, సెర్ప్ చేవెళ్ల సీఈఓ రాజశేఖర్, చేవెళ్ల డివిజన్ ఉద్యాన శాఖ అధికారి కీర్తి కృష్ణ, ఉద్యాన విస్తరణ అధికారులు నగేష్, బలరాం, కృష్ణ, రైతులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చీర శ్రీనివాస్, రాజిరెడ్డి, ఇస్మాయిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మ సంరక్షకుడు శివాజీ

(మొదటి పేజీ తరువాయి)

వింటుంటే రోమాలు నిక్కబొడుస్తాయన్నారు. శివాజీ మహారాజ్ చరిత్ర శాశ్వతంగా ఉండాలని, వచ్చే తరాలు కూడ ఆయన చరిత్రను మననం చేసుకోవాలని, శ్రీశైలంలో ఆయన స్ఫూర్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకోవడమే కాకుండా భావితరాలకు వారి స్ఫూర్తిని అందించడమే దేశభక్తి అని అన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున్ ముదిరాజ్, కృష్ణగౌడ్, శ్రీదర్, శ్రీనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో శివాజీ విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఆయా పార్టీల నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ దాస్, రఘురామ్, శ్రీనాథ్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, మధు ముదిరాజ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా గిర్మాపూర్‌లో గల శివాజీ విగ్రహనికి ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా రాంబాబు

**చార్మినార్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన చార్మినార్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా టంగుటూరి రాంబాబు నియమితులయ్యారు.ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిం చిన ఆకుల రమేష్ ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో ఎస్‌బి నుంచి చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా టి.రాంబాబు బదిలీపై వచ్చారు.చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన టి.రాంబాబు మాట్లాడుతూ పాతబస్తీలో శాంతి భద్రతలకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాగా 2009-10 బ్యాచ్‌కుచెందిన రాంబాబు హుస్సేనీఆలం,మహంకాళీ,అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన రాంబాబు నగ రంలోని సిఐడి,హబీబ్‌నగర్,మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు.ఎస్‌బి నుంచి చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చా రు.చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు,సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

## కిషన్‌బాగ్ పార్కులో వెలగని లైట్లు

**- ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు**

**చార్మినార్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని కిషన్‌బాగ్ పార్కులో విద్యుత్‌దీపాలు వెలగనందున ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.కిషన్‌బాగ్‌లో లక్షలాది రూపాయలతో ప్రభుత్వం పార్కును ఏర్పాటు చేసింది.కొంత కాలం నుంచి పార్కులోని కొన్ని లైట్లు వెలగక పోవటంతో పార్కు చీకటిగా ఉంటున్నది.చెడి పోయిన విద్యుత్ లైట్లకు మరమ్మతులు చేయాలని పలు మార్లు సంబం ధిత అధికారులకుఫిర్యాదులు చేసినప్పటికి ఫలితం లేకపోయిందని స్థాని కులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతీ రోజు సాయంత్రం వేళల్లో కిషన్‌బాగ్,నంది ముస్లాయిగూడ,ఎస్‌పినగర్,మారుతీనగర్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందినవృద్ధులు,మహిళలు,పిల్లలు కిషన్‌బాగ్ పార్కిం గ్‌కు వాకింగ్‌కు వస్తుంటారు.లైట్లు వెలగనందున పార్కులో చీకటిఉం డటంతో వాకింగ్‌కు వచ్చే వారంత తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. పార్కు లైటింగ్ సమస్యపై పలు మార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవటం లేదని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో చీకటిలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి కిషన్‌బాగ్ పార్కులో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## జన్యు పరిశోధనలలో ఉపాధి అవకాశాలు

**చిక్కడపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** జన్యు పరిశోధ నలలో అద్భుతమైన వృత్తి అవకాశాలు ఉన్నాయని పద్మశ్రీ పురస్కార గ్రహీత, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ , సీనియర్ శాస్త్రవేత్త డా. కుమారస్వామి తంగరాజ్ అన్నారు. గురువారం చిక్కడ పల్లి అరోరా కళాశాల ఆధ్వర్యంలో "ఏ డీఎన్ఏ డైలాగ్" జన్యు శాస్త్ర పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు జెనెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. జీవ విజ్ఞాన శాస్త్ర రంగంలో జరుగుతున్న అత్యాధునిక పరిశో ధనలు, ఆవిష్కరణలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి.



కార్యక్రమంలో పాల్గొన్న పద్మశ్రీ పురస్కార గ్రహీత, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ , సీనియర్ శాస్త్రవేత్త డా. కుమారస్వామి తంగరాజ్

ముఖ్య అతిధిగా హాజరైన డా. కుమారస్వామి తంగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. జన్యు పరిశోధనలలో వస్తున్న విప్లవా త్మక మార్పులను వివరించారు. ఆధునిక విజ్ఞానంతో సమాజానికి మేలు చేసే పరిశోధనల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రముఖ విద్యావేత్తలు డా. సుమన్ లత, డా. అనురాధ ఉడిముడి తమ అమూల్యమైన అనుభవాలను విద్యార్థులతో పంచు కున్నారు. ప్రస్తుత పరిశోధనా ధోరణులు, ఉన్నత విద్య లో ఉన్న అవకాశాలు మరియు అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలుగా ఎదిగే మార్గాలను వారు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.సి. అజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి ప్రయోగాత్మక వేదికలను కల్పించడం వల్ల వారిలో దూరదృష్టి పెరుగుతుందని పేర్కొన్నారు.ఏ డీఎన్ఏ డైలాగ్" కార్యక్రమం జీవ విజ్ఞాన శాస్త్ర కొత్త దిశలను చూపిస్తూ, విద్యార్థుల్లో పరిశోధనపై పట్టుదల మరియు నిబద్ధతను పెంచిన ఒక విజయవం తమైన శాస్త్రీయ వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై యుద్ధం

**జోనల్ కమిషనర్లు విస్తృతంగా తనిఖీలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో స్వచ్ఛతను మరింత మెరుగుపరిచేందుకు జిహెచ్ఎంసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. తెల్లవారుజాము నుంచే అధికారులు క్షేత్ర తనిఖీలు నిర్వహిస్తూ జోన్లు, సర్కిల్ ల పరిధిలో పారిశుద్ధం మెరుగుపరిచేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. గురువారం ఖైరతాబాద్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ జోన్లలో జోనల్ కమిషనర్ లు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలును సమీక్షి ంచారు.మెమన్ కాలనీ, శివరాంపల్లి, మహ స్తాన్ నగర్, సీబీఐ కాలనీ ప్రాంతాలను అధికారులు సందర్శించారు. వీధుల క్లీనింగ్, చెత్త సేకరణ, కాలువల డీసిల్టింగ్, రహదారుల పరిస్థితి, పబ్లిక్ ప్లేస్ ల క్లీనింగ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావంతంగా చేపట్టాలన్నారు. లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని క్షేత్ర సిబ్బందినీ ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, పౌర సదుపాయాలను, కమ్యూనిటీ ఆస్తులను పరిరక్షి ంచాలని జీహెచ్ఎంసీ పౌరులకు విజ్ఞప్తి చేసింది

## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగం

**చిక్కడపల్లి ఫిబ్రవరి 19 ( ప్రభాతవార్త ) :** బాగ్ లింగంపల్లి డివిజన్ పరిధిలోని అచ్చయ్య నగర్‌లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఛాతిరి పార్థసారథి ఆధ్వర్యంలో గురువారం పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఒక్యులస్ నేత్ర వైద్యశాల సహకారంతో జరిగిన ఈ శిబిరంలో పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై కంటి వైద్య పరీక్షలను చేయించుకుని వైద్యుల సలహాలను తీసుకున్నారు. ఈ శిబిరంలో కంటి శుక్లాల పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం అవసరమైన వారిని గుర్తించడం, మరియు ఇతర కంటి సంబంధిత సమస్యలకు నిపుణులైన వైద్యులు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాగ్ లింగంపల్లి డివిజన్ నాయకులు బెజవాడ రవిందర్, కర్ణం బాబు తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

## పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

భారతీయ విద్యా భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల (బీవీబీఏఆర్ఆర్ఎస్) పాఠశాలలో 2026 సంవత్సరానికి సంబంధించిన కిండర్‌గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు ఆకర్షణీయమైన వేషధారణ లో పాల్గొని సంగీతం, నృత్యం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రద ర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత నాయర్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలను ప్రశంసిస్తూ, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల అంకితభావం, కృషిని అభినందిం చారు. విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ విద్యార్థుల అభివృద్ధి కి ఉపాధ్యాయులు చేసిన సేవలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, క్యాప్స్ ధరించి వేదికపైకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గౌన్లు, క్యాప్స్‌లో చిన్నారులు ఎంతో అందంగా కనిపించారు.

## గానకోకిల సుశీలకు క్రౌన్ ఆఫ్ ది మ్యూజిక్ బిరుదు ప్రదానం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** నటభూషణ్ స్వర్గీయ శోభన్ బాబు 90వ జయంతి వేడుకలను పురస్కరించుకుని శృతిలయ ఫౌండే షన్ , సీల్ వెల్ కార్పొరేషన్ , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 21 న చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గానకోకిల పి. సుశీలకు క్రౌన్ ఆఫ్ ది మ్యూజిక్ 2026 బిరుదు ప్రధా నం చేయబోతున్నట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ గాయని ఆమనీ వివరించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై పురస్కారాన్ని ప్రదానం చేస్తారన్నారు. సభను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ప్రారంభిస్తారని, కార్యక్రమంలో సీర్వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ డా. బొక్క భీమిరెడ్డి, శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ రామకృష్ణ, అధ్యక్షుడు పద్మారావు, ప్రధాన కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రి, ప్రముఖ పాత్రికేయులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొంటారన్నారు.

## దక్షిణ క్షేత్రీయ ప్రశిక్షణ కార్యశాలలో మహిళామోర్చా నేత పద్మ

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

దక్షి ణ క్షేత్రీయ ప్రశిక్షణ అంశంపై నిర్వహించిన ప్రముఖ ట్రైనింగ్ వర్క్‌షాప్-2026 కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలు డాక్టర్ పద్మ వీరపనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంస్థాగత బలోపేతం, మహిళా నాయకత్వ అభివృ ద్ధి, సామాజిక సేవలో సమర్థత పెంపు వంటి అంశాలపై ప్రసంగించారు. బీజేపీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలిగా, అలాగే బీజేపీ మహిళా మోర్చా తమిళనాడు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు.

## గణేష్ దేవాలయం హుండీ లెక్కింపులో రూ.34 లక్షలు ఆదాయం : ప్రభాకర్ యాదవ్

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీగణేష్ దేవాల యం హుండీ లెక్కింపు గురువారం దేవదాయ శాఖ అధికారులు, ధర్మ కర్తలు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కిం పు జరిగింది. హుండీల ద్వారా రూ.33 లక్షల 95వేల 387 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్ (అరవింద్ యాదవ్), ఈఓ రామక్రిష్ణలు తెలిపారు. అదే విధంగా అన్నదాన హుండీ ద్వారా రూ. 69 వేల 343 ఆదాయం వచ్చినట్లు ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామక్రిష్ణ, చైర్మన్ ప్రభాకర్ యాదవ్, ధర్మకర్తలు నరేందర్, శ్రీరామ్‌సాయి,జాజుల అంజనేయులు, వేణు గోపాల్ చారి, వందన, నాగమణి, మానీక్ ప్రభు, బిక్షపతి, ఎన్.మల్లేశ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి

**-ఎంఈఓ బాబుసింగ్**



వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ బాబు సింగ్

**వికారాబాద్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని మండల విద్యాధికారి బాబు సింగ్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని స్లేట్ జోన్ స్కూల్‌లో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. మంచి వాతావరణంలో స్లేట్ జోన్ స్కూల్ ఉండటం విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను బోధిస్తేనే నిలదొక్కుకోగలమని సూచించారు. స్కూల్లో ఏర్పాటు చేసిన ప్లే జోన్ వంటివి ఎంతో ఆకట్టుకుంటున్నాయన్నారు. ప్రస్తుతం మహిళల ం క్యాన్సర్ వ్యాధి పట్టిపీడిస్తుందని, ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు టీకాలు ఇస్తుందని తెలిపారు. ప్రతి మహిళా ఈ టీకాల ం తీసుకోవడంతో పాటు తోటి వారందరికీ ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ హనహమేరి, ఉపన్యాసకురాలు శాంభవి, ట్రాస్మ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నాగయ్య, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**సిఐ సీతారాం**

**కందుకూరు, ఫిబ్రవరి 19 ,ప్రభాతవార్త:**



మత్తు పదార్థాల వాడకంపైన ప్రజలకు జరిగే కష్టనష్టాలను తెలియజేస్తూ కార్మికులకు స్థానిక యువతకు అవగాహన కార్యక్రమాన్ని కందుకూరు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు మండల కేంద్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను వివిధ వృత్తులపై ఆధారపడిన శ్రామికులను సమీకరించి సిఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కె సీతారాం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలు గంజాయి ఇతర డ్రగ్స్ వాడడం వలన శరీరాలు దెబ్బతింటే మీకు కాకుండా వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని సూచించారు .సుదూర ప్రాంతాల నుండి జీవనోపాధి కొరకు వచ్చిన ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే పని చేసుకునేందుకు సులువుగా ఉంటుందన్నారు .మత్తు పదార్థాల వాడటం వల్ల శరీరం దెబ్బతినడమే కాకుండా సరేనా పనులు చేయక జీవనోపాధి పైన ప్రభావం చూపుతుంది అన్నారు ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్తు పదార్థాల వినియోగం నేరమని దానికి చట్టరీత్యా శిక్షలు అనుభవించవలసి ఉంటుందని తెలియజేశారు మత్తు పదార్థాల వినియోగం సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్తు పదార్థాలు సరఫరా చేసే వారి విషయంలో సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు పోలీసు సిబ్బందితో పాటు మండల కేంద్రంలోని పలువురు వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.

# జల్సా చేసి..చెరసాలపాలు

**విలాసాల కోసం భారీగా క్రెడిట్ కార్డు లోన్లు**

**అప్పులు తీర్చటానికి కుటుంబ సభ్యుల బంగారం చోరీ చేసి తాకట్టు**

**బాగోతం బయటకు రాకుండా ఇంట్లో దొంగతనం జరిగిందని కట్టుకథ**

**పోలీసుల విచారణలో చేసిన తప్పును ఒప్పుకున్న నిరుద్యోగ బిటెక్ పట్టభద్రుడు**


వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, ఇన్స్పెక్టర్ మల్లేశం

**చిక్కడపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసి, వారినే తప్పుదోవ పట్టించాలని చూసిన ఓ నిరుద్యోగ బీటెక్ పట్టభద్రుడి అసలు రంగు బయటపడింది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ వింత చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి, నిందితుడిని గురువారం అరెస్ట్ చేశారు. చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, ఇన్స్పెక్టర్ మల్లేశం తెలిపిన వివరాలు ప్రకారం. చిక్కడపల్లి అలేఖ్య ఎస్టేట్‌లో నివసించే భాస్కర్ ప్రమోద్ ముల (32) అనే వ్యక్తి 2014లో బీటెక్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అయితే అక్కడ చదువు మధ్యలోనే ఆపేసి తిరిగి వచ్చాడు. బెంగళూరులో ఉన్న సమయంలో విలాసవంతమైన జీవనశైలికి అలవాటుపడి క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్ల రూపంలో భారీగా అప్పులు చేశాడు. దీంతో దొంగతనం వెనుక అసలు కథపై స్థానిక పోలీసులు ఆరా తీశారు. తను చేసిన అప్పులు తీర్చడానికి తన సొంత నానమ్మ, కుటుంబ సభ్యుల బంగారాన్ని 2024 నుంచి దొంగిలిస్తూ వచ్చాడు. అలా కాజేసిన 80 గ్రాముల బంగారాన్ని హెచ్ డి ఎఫ్ సి, ఎస్ బి ఐ , ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ. 4,60,000 నగదు పొందాడు. అయితే, ఇటీవల తన అన్నయ్య పెళ్లి నిశ్చయం కావడంతో, ఇంట్లోని నగలను బయటకు తీయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. తన దొంగతనం ఎక్కడ బయ టపడుతుందో అన్న భయంతో నిందితుడు ఫిబ్రవరి 9న తన పెంట్ హౌస్‌లో దొంగతనం జరిగినట్లుగా ఒక డ్రామా ఆడాడు.ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి బంగారం, వెండి ఎత్తుకెళ్లారని భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన చిక్కడపల్లి పోలీసులు 360 డిగ్రీల కోణంలో విచారణ చేపట్టగా, ఫిర్యాదుదా రుడి మాటల్లో పొంతన లేకపోవడాన్ని గమనించారు. లోతుగా విచారించడంతో తన పాపాన్ని తానే ఒప్పుకున్నాడు. ఆధారాలను మాయం చేసేందుకు కొన్ని వెండి వస్తువులను మూసీ నాలాలో పడేసినట్లు అంగీకరించాడు. నిందితుడి నుంచి రూ. 12 లక్షల విలువైన 3 తులాల బంగారు ఉంగరాలు, వెండి వస్తువులతో పాటు వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన 80 గ్రాముల బంగారానికి సంబంధించిన మార్టిగేజ్ స్లిప్పులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షి తా కృష్ణమూర్తి, అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య మార్గదర్శకత్వంలో ఏసీపీ ఎల్. రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఎం. మల్లేశం, ఎస్ఐ మొహమ్మద్ కరీమ్ బృందం ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించారు. నిందితుడిపై బీఎన్ఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఉపకారవేతనాల మంజూరుకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి

**-బి.సి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆశన్న**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:**

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్షిప్ పథకం కింద నమోదు చేసుకున్న బి.సి. అలాగే ఇ.బి.సి. విద్యార్థుల ఉపకారవేతనాల మొత్తం విడుదలకై బ్యాంక్ ఖాతాలను ఆధార్ నంబర్ తో సీడ్ చేయడం తప్పనిసరి అని, ఈ ప్రక్రియను సంబంధిత బ్యాంక్ బ్రాంచి పోర్టల్, అనగా ద్వారా పూర్తి చేయాలని బిసి సంక్షేమశాఖ ఉప సంచాలకులు జి.ఆశన్న తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్, ఇంజ నీరింగ్ అలాగే ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్ అందరూ వారి కళాశాల విద్యార్థులకు ఈ సమాచారం అందేలా కళాశాల నోటీసు బోర్డుపై ప్రద ర్శించాలని, దీనిని అత్యవసరంగా పరిగణించగలరని కోరారు. అలాగే ఉపకారవేతనాల మంజూరి కొరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినదని కావున 2025-26 విద్యా సంవత్సరునకు దరఖాస్తు చేసుకు న్న అర్హులైన విద్యార్థుల దరఖాస్తు ఫారాలకు సంబందిత ధృవీకరణ పత్రాలను జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, హైదరాబాద్ కార్యాలయం నందు సమర్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపల్స్‌లకు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శానిటేషన్ సిబ్బందికి చీరెల పంపిణీ

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి మాజీ కార్పోరేటర్ సబీహగౌసుద్దీన్ నియోజకవర్గం మైనార్టీసెల్ అద్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని ప్రజలందరికి ఎప్పటికపుడు అందుబాటులో ఉంటూ అభివృద్ది పనులు చేపడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ది పథంలో నడిపిస్తున్న శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు నాయకత్వంలో నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేస్తున్నారని అన్నా రు. ఎల్లపుడు ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా ఆయన ముందుకు వెళుతున్నారని ఆయన జన్మదిన వేడుకలను కూడా నిర్వహించుకునే భాగంలో సేవా కార్యక్రమాలు జరుపుకోవడం తమకెంతో గర్వకార ణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాగుల సత్యం, జాహెద్ షరీఫ్,జ్ఞానేశ్వర్, సంజీవ, బొల్లు శ్రీనువాసరావు, కృష్ణారావు, రోనంకి జగన్నా థం, కొండల్‌రెడ్డి, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, లక్ష్మమ్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి




రాజీవ్ గృహకల్ప కాలనీలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ నాయకులు.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో..

**ఘట్‌కేసర్ రూరల్,ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:** ఛత్రపతి శివాజీ హిందూ సామ్రాట్‌యని అన్ని వర్గాలను ఆదరించిన మహనీయుడని ఎఐవైఎఫ్ సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ అన్నారు. పోచారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో గురువారం ఛత్రపతి శివాజీ 396 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. శివాజీ దేశ ఐక్యత హిందూ ధర్మం కొరకు పోరాడిన మహాయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు జయచంద్ర, నాగరాజు గౌడ్, శ్రీనివాస్ చౌదరి, ఆంజనేయ గౌడ్, శేఖర్, స్వామి, చింటూ, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండల కేంద్రంలో ..**

**తలకొండపల్లి ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో గల శివాజీ విగ్రహం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ ఎంపిపిసిఎల్ శ్రీనివాస్ యాదవ్, స్థానిక సర్పంచ్ కటికల యాదవులు మాట్లాడుతూ2 శివాజీ జీవితాన్ని యువత ఆదర్శంగా


తల కొండపల్లిలో శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తీసుకోవాలని వారు అన్నారు. అతన్ని స్పూర్తితో సమాజం నిర్మాణం కొరకు పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, స్థానిక సర్పంచ్ కటికల యాదవ్, బిజెపి నాయకులు సానుమని పాండు ప్రసాద్, మాజీ సర్పంచ్ పెరుమల్ల లలిత జోతయ్య, గ్రామ కార్యదర్శి సత్యం యాదయ్య వెంకటేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు పట్టణంలో ...

**ఆమనగల్లు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మున్సిపాలిటి చైర్‌పర్సన్ నేనావత్ పత్యానాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత, కౌన్సిలర్లు, శివాజీ అభిమాన సంఘాల హాజరైనారు. మాడ్గుల రోడ్డులోని శ్రీనివాసకాలనీ శివాజీనగర్ వీధిలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆచారి, పత్యానాయక్ మాట్లాడుతూ అపారమైన


శివాజీ విగ్రహం ఎదుట నివాళులు అర్పిస్తున్న అభిమానులు

మొఘలుల సామ్రాజాన్ని ఎదురించి ధీరత్వం ప్రదర్శించిన మహానాయకుడని కొనియాడారు. శత్రువులకు తలవంచకుండా శివాజీ చూపిన తెగువ, వ్యూహాత్మక వ్యవహారశైలిని నేటి యువత నేర్చుకోవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో కౌనిలర్లు ఎనుముల రమేష్, దుడ్డు ఆంజనేయులు, మొక్తాల వెంకటయ్య, నాగిళ్ళ జగన్, నాయకులు తోటగిరియాదవ్, శ్రీకాంత్‌సింగ్, అల్లాజీగౌడ్, గోరటి నర్సిహ్మ, చెక్కాల లక్ష్మణ్, గోరటి భరత్, పూసలి సత్యం, కెకెశ్రీను, లండం మల్లేశ్, టిల్లుయాదవ్, ఎర్రవోలు రాజు, ఆనంద్, పుల్లారెడ్డి శ్రీశైలం, వరికుప్పల శ్రీనివాస్, లండం చంద్రయ్య, చెన్నకేశవులు, ఆరెకటిక సంఘం నాయకులు, బిజేపి, ఎబివిపి నాయకులు ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ ఆశయసాధనకు కృషిచేయాలి

**పూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** బహుజన సామాజిక న్యాయపాలకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పలువురు మేధావులు పేర్కొన్నారు.ఛత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా గురువారం పూడూరు మండలం పరిధి లోని పెద్దఉమ్మెంతాల్ గ్రామంలో శివాజీ యువజనసంఘం అధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహ రాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం గ్రామంలో భారీఎత్తున బైక్‌ర్యాలీ నిర్వ హించారు.దీంతో గ్రామంలోని వీధుల్లో జైశ్రీరాం,జై శివాజీ నామనినాదాలతో మార్మోగింది.కార్యక్రమ నిర్వాహణ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని


పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

కద్మూరు,కంకల్,తదితర గ్రామాల్లో శివాజీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పించి,బైక్‌ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువాద విధ్వంసానికి కృషిచేసిన మహనీయుడు శివాజీ అని వివరించారు.ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి వేడుకలు

**కుల్కచర్ల,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు అయా గ్రామాలల్లో శివాజి మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కుల్కచర్ల సర్పంచ్ వార్వల ఆంజిలయ్య శివాజి చిత్రపట్టానికి పూళమాలలు వేసి నివాళ్లులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు హరికృష్ణ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ముజాహిద్‌పూర్ గ్రామంలో...**

మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఛత్రపతి శివాజి 396వ జయంతి వేడుకలు సర్పంచ్ చంద్రభూపాల్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.


ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు

**రాంసింగ్ నాయక్ తాండలో...**

రాంసింగ్ నాయక్ తాండ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి 396వ జయంతి వేడుకలు ఘనవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిమోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి శంకర్ నాయక్, ఎస్‌టిమోర్చా మండల అధ్యక్షులు పాండు నాయక్, వాల్యా నాయక్ బూత్ అధ్యక్షులు బాల్‌సింగ్,యుకులు ప్రవిణ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**సాల్వీడ్ గ్రామంలో...**మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో ఛత్రపతి శివాజి 396వ జయంతి వేడుకలు ఘనవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటిలు నిర్విహించి బహుమతులు ప్రధానం చేశారు.


శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## బంట్వారం మండలకేంద్రంలో..

**బంట్వారం,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మండలకేంద్రంలో శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు శివాజీ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.

## జిల్లెడు చౌదరిగూడ మండలంలో..

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 19,(ప్ర భాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చౌదరిగూడ గ్రామం లో ఛత్రపతి శివాజి విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. గాలి గూడ తదితం గ్రామాలలో ఛత్రపతి శివాజి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


శివాజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

# నిలిచారు గెలిచారు.. ఇక అభివృద్ధి చేయండి

**హాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ ఖాద్రి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** పోటీలో నిలిచారు విజేతగా నిలిచారు ఇక చేపట్టాల్సింది అభివృద్ధి కార్యక్రమాలు.. మంచి కార్యక్రమాలతో ప్రజల మనసులు దోచుకుని వారు వేసిన ఓటుకు న్యాయం చేయాల్సిన బాధ్యత స్థానిక పాలకులపై ఉందని హాజీ సయ్యద్ ముస్తదిర్ అలీ ఖాద్రి నూతన పాలకవర్గానికి పిలుపునిచ్చారు. 14వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గెలిచిన కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ అదేవిధంగా ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లకు సంబంధించిన ముఖ్యమైన నాయకులు జమృత్ ఖాన్, సర్వర్ పాషా, ముబారక్ అలీ ఖాన్ మహమ్మద్ సాదిక్ కౌన్సిలర్ గౌస్ జానీ తదితరులను మైనార్టీ నేతలు హాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ ఖాద్రి సయ్యద్ ఇస్తార్ అలీ ఖాద్రి సయ్యద్ అలీ సయ్యద్ మసూద్ అలీ సయ్యద్ మోషన్ అలీ, సయ్యద్ ఇంతియాజ్ అలీ సయ్యద్ బాసిత్ అలీ సయ్యద్ ఫుర్ఖాన్ అలీ, సయ్యద్ తౌసీఫ్ అలీ, సయ్యద్ పాషా, అఫ్జల్ తదితరుల సమక్షంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కౌన్సిలర్లు ఇప్పుడు పార్టీలకు అతీతంగా ఇలాంటి రాజకీయాలు


గెలిచిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే శంకర్

లేకుండా ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహించి వారు కోరుకున్న విధంగా గెలిచిన కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా పనిచేస్తారని తాను కూడా పార్టీలకు రాజకీయాలకతీతంగా ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు.


శివ జయంతిని పురస్కరించుకొని శాంతి జెండాను ఆవిష్కరిస్తున్న బికె లక్ష్మీ

## వైభవంగా శివ జయంతి ఉత్సవాలు

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శివ జయంతి ఉత్సవాలు గురువారం షాబాద్ మండల కేంద్రంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకురాలు బికె. లక్ష్మీ ్మ శాంతి జెండాను ఆవిష్కరించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శివ జయంతి అనగా పరమాత్మ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. యోగం ద్వారా మానసిక ఒత్తిడికి గురి కాకుండా చేస్తుందన్నారు. ఆత్మ, పరమాత్మ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అన్నయ్యలు, అక్కలు, తదితరులు పాల్గొన్నారు.

**జీవన్ ధార ఔషధాల నిర్వహణ ఆధ్వర్యంలో..**

## మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్‌లకు సన్మానం

**షాద్ నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ప్రభుత్వ జీవన్ ధార జనరిక్ ఔషదాల నిర్వాహకులు జక్కు జ్ఞాన ప్రసూన, పొగాకు శైలజ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ లను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో చైర్మన్ గా


మున్సిపల్ చైర్మన్ ను సన్మానిస్తున్న జీవన్ ధార ఔషధాల నిర్వహణ సభ్యులు

ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా వారు జనరిక్ ఔషధాల షాపులో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూల మొక్కను జ్ఞాపకంగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్ తదితరులు ఉన్నారు.

## పాలనతో మంచి పేరు తెచ్చుకోవాలి

**అందె మోహన్ కు పెద్దల ఆశీస్సులు**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ప్రజల ఆశీర్వాదంతో చిన్న వయసులో పెద్ద బాధ్యతలు స్వీకరించి పట్టణ ప్రజలకు సేవ చేసుకునే అర్థమైన అవకాశంలో లభించిందని దీనిని బాధ్యతా యుతంగా మలుచుకోవాలని మాజీ


ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ను అభినందిస్తున్న దృశ్యం

దివంగత ఎమ్మెల్సీ రాందేవారెడ్డి కుమారులు రవీందర్ రెడ్డి లక్ష్మారెడ్డిలు సూచించారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ ను కలుసుకొని ఆశీర్వదించారు. కండువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన సలహాలతో రాజకీయంగా ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు పలువురు మోహన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## అడ్డగోలు పాటలతో బాబును బద్నాం చేస్తున్నారు..

**బిఆర్ఎస్ యూట్యూబ్ ఛానెల్ పై**
**మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆగ్రహం..**
**చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు..**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** తెలంగాణ ఇవ్వాలంటూ కేంద్రానికి లేఖ రాసి తన వంతు సహకారాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేశారంటూ యూట్యూబ్ ఛానల్ లో పాట రావడం పై మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు యూట్యూబ్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్ అధికారికి ఫిర్యాదు చేశారు. కెసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన యూట్యూబ్ ఛానల్ లో పెద్దాయన అనే పాట ఒకటి వచ్చింది. ఈ పాటలో చంద్రబాబు నాయుడు


బక్కని నరసింహులు మాజీ ఎమ్మెల్యే

హయాంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని అణిచివేసినట్లు, ఉద్యమకారులను చంపినట్లు అర్థం వచ్చేలా పాట ఉంది. అందులో చంద్రబాబు నాయుడు ఫోటోను కూడా జత చేయడం గమనార్హం. దీనిపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ పాటకు సంబంధించిన చరణాలు చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వాన్ని, ఆయన పనితనాన్ని కించపరిచేలా ఉన్నాయని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు తమ గొప్పతనాన్ని చాటుకునేందుకు ఒక ఆదర్శ నాయకుడు, సీనియర్ నేతపై విషం చిమ్మారని ఆరోపించారు. ఈ పాటను జత చేసిన యూట్యూబర్లపై చర్య తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. షాబాద్ ఎస్సై సతీష్ తెలిపిన వివరాల మేరకు.. షాబాద్ మండల పరిధిలోని మక్తగూడ గ్రామానికి చెందిన మహేందర్ (35) చందనవెల్లి కంపెనీలో రోజువారి కూలీ చేస్తూ జీవనం గడిపేవాడు. గురువారం ఉదయం కంపెనీకి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిపోయాడు. హైతాబాదులో తాను కిరాయికి ఉంటున్న ఇంట్లో చీరతో ఉరివేసుకొని మృతి చెందాడు.

గత సంవత్సరం నుండి ఒక మహిళతో మహేందర్ కు సంబంధం ఉన్నట్లు తెలిసిందని, తమ కుమారుని మృతిపై అనుమానం ఉందని మృతుని తండ్రి రామచంద్రయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

**...సర్పంచ్ డివై నర్సిములు**

**పెద్దేముల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పెద్దేముల్ సర్పంచ్ డివై నర్సిములు అన్నారు. గురువారం పెద్దేముల్‌మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల (హరిజన్ వాడ)లో అంకిత స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్‌లు, చెప్పులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ డివై నర్సిములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకుసంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. సంస్థ ద్వారా అందించిన బ్యాగులు, మ్యాట్‌లు, చెప్పులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచిగావిద్యను అభ్యసించాలని అన్నారు. నిరుపేద విద్యార్థులకు చేయూతనందించేందుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



పోటోరైటప్: విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న సర్పంచ్

గ్రామ సర్పంచ్‌గా ఎల్లవేళలా పాఠశాలకు తన సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఉప సర్పంచ్ డివై ప్రసాద్, హెడ్‌మాస్టర్ రాజేష్, వార్డు మెంబర్ వెంకటేష్, హెడ్ కానిస్టెబుల్ రఫి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ గౌసియా, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన

**కుల్కచర్ల,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రవిందర్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చెరువుముందలి తాండ (ఎ) గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవిందర్ నాయక్ మాట్లాడుతూ..ఉపాధి హామీ కూలీలను పనుల ఎండవేడిమికి గురి కాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు.పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్


ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

చంద్రమౌళి, టిఎ మహేశ్వరమ్మ, పంచాయతీకార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

**సర్పంచ్ శివశంకర్,మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్**

**పూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమని సర్పంచ్ శివశంకర్,మాజీ వైస్ ఎంపీపీ మాణిక్యంగౌడ్ పేర్కొన్నారు.గురువారం పూడూరు మండల పరిధిలోని కద్మూరు గ్రామంలో 140 ఎల్ఇడి వీధిలైట్లను వివిధ కాలనీల్లోని స్తంభాలకు అమర్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన,బురదను తొలగించి శుభ్రపరిచామన్నారు.అదేవిధంగా గ్రామంలో మంచినీటి సమస్య ఉన్నందున ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో వాటర్‌ట్యాంక్ సమీపంలో,ఎస్‌సి కాలనీల్లో ఉన్న పాత బోరుబావీల్లో సింగిల్ ఫేజ్ కొత్తమోటార్లను దించి కాలనీల్లోకి మంచినీరును అందిస్తున్నామని వివరంచారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా కాని ఏరియాకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సరఫరా చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్,అనీల్, క్రిష్ణయ్యగౌడ్,నవీన్,జె శేఖర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


పూడూరు మండలం కద్మూరు గ్రామంలో వీధి దీపాలను అమర్చుతున్న సర్పంచ్ శివశంకర్,మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్ తదితరులు


దేవాలయ పూజారికి గోవును బహుకరిస్తున్న భాస్కర్ రెడ్డి

## దేవాలయానికి గోవు బహుకరణ

**తలకొండపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గల వేదాద్రి లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయానికి గురువారం నాడు భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి గోవును దానంగా బహుకరించారు. వెల్జాల్ గ్రామంలో పురాతన దేవాలయాన్ని మరమ్మతులు చేయించి సుందరం గా తీర్చిదిద్దారు. దేవాలయంలో గోవులను పెంచేందుకు వ్యక్తిగతంగా ఆలయ పూజారి శ్రీనివాసమూర్తికి బహుకరిస్తున్నట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.



## ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్

**తలకొండపల్లి ,ఫిబ్రవరి19,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన రొయ్యల శాంతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు. ఈ విషయం రాంపూర్ గ్రామ సర్పంచ్ మరియు మోహన్ రెడ్డి గారి ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మరణించిన వ్యక్తి కుటుంబానికి మనోధైర్యం చెబుతూ రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల్రశ్రీశైలం యాదవ్ గారు స్థానిక ఎన్నికలలో భాగంగా వారు ఇచ్చిన మాట ప్రకారం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది... మొత్తంగా రూ.5వేలు మరణించిన వ్యక్తి కుటుంబానికి అందజేసి ఆ కుటుంబ సభ్యులకి మనోధైర్యం చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి కటికల భీమమ్మయాదయ్య , మాజీ సర్పంచ్ దీ మణెమ్మయాదయ్య, మాజీ టెంపుల్ చైర్మన్ జానయ్య, గ్రామ పెద్దలు ఎండి షర్పు ,ఎండీ సలీం, దోరిబాయి జంగయ్య, చిలుకం శేఖర్, రొయ్యల మహేష్, రొయ్యల చిన్నయ్య, బోదాసు నర్సింహా, కుమ్మరి నాగేష్,మొక్తల నర్సింహా చిలుకం చింటూ, తిక్కల శివ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**ఎమ్మెల్యే కసిరెడ్డి**


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన గడ్డం శివమణి, గడ్డం శంకర్ అనే ఇరువురు వారి ఆరోగ్యాల కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులకు గురికావటంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహాయంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మండల నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.గడ్డం శివమణి 29,500, గడ్డం శంకర్ యాదవ్ 32000,రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, సర్పంచ్ వి రాములమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మాజీ ఎంపిటిసిలు మల్లి కేడి అంబాజీ, రాములు, ఏ భగవాన్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మదాయిపల్లి ఉపసర్పంచ్ చిలకం ఆంజనేయులు, నాయకులు ఎం అశోక్, లకు మల్ల మల్లేష్, వి.రాజు, టీ భాస్కర్, సి.లింగం యాదవ్, టి సత్యనారాయణ గౌడ్, ఎల్ . అజయ్, ఇంద్రకంటి రాములు గౌడ్, తదితరులు ఉన్నారు.

**పదవీబాధ్యతలు చేపట్టనున్న**

## పత్యనాయక్, తల్లోజు గీత ఆచారీలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** కొత్తగా ఎన్నుకోబడిన ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ నేనావత్ పత్యనాయక్, వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీత ఆచారీలు శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. మున్సిపల్ కార్యాలయంలో అందుకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉదయం 11గంటలకు చైర్‌పర్సన్ పదవీబాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమనగల్లు మేజర్‌గ్రామ పంచాయతీ 2019 నుండి మున్సిపాలిటీగా మారింది. రెండవ దఫా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ పదవిని హస్తగతం చేసుకుంది. ఈమేరకు ఆపార్టీ నుండి నేనావత్ పత్యనాయక్ చైర్మన్‌గా, బిజెపి కౌన్సిలర్ తల్లోజు గీత ఆచారిలు వైస్ చైర్మన్‌గా ఎంపికయ్యారు.

**బెంగుళూరులో జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కు**

## ఎయు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:** ఈ నెల 20వ తేది




నుండి బెంగుళూరులో జరిగే జాతీయ సమగ్రతా శిబిరానికి అనురాగ్ యూనివర్శిటీకి చెందిన పది మంది విద్యార్థులు ఎంపిక అయ్యినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి. మల్లేశ్ గురువారం తెలిపారు. బెంగుళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ యూనివర్శిటీలో ఈ నెల 20నుండి 26వతేది వరకు జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపిక అయ్యినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న యువతలో సాంస్కృతిక మార్పిడి జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనురాగ్ యూనివర్శిటీ నుండి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో కె. కార్తీక్, టీఆర్. చర్చిత, కె. కల్యాణ్, ఎన్. మౌనవ్యరెడ్డి, బి. వెంకటరమణ, ఎన్. రోహిత్ కుమార్, ఆర్. హన్సిక, వి. జాన్సీ, టి. తేజస్విని రెడ్డి, అకాశ్ రాథోడ్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక అయిన వాలంటీర్లను కళాశాల వైస్‌ఛాన్సలర్ అర్చన మంత్రి, డీన్ వి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ సి. మల్లేశ్ విద్యార్థులను అభినందించారు. ఎంపికకాబడిన టీంకు కంటింజెంట్ లీడర్‌గా జె. రాజేంద్ర కుమార్‌ను నియమించినట్లు తెలిపారు.



శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ, ఇతర నాయకులు

## నాగారంలో వైభవంగా శివాజీ జయంతి

**ధారూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల ు గురువారం గ్రామస్తులు, యువకులు అత్యంత ఉతానసహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల ు ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఈ వేడుకలో నాగారం సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు వీరేందర్ రెడ్డి, కుద్రత్ అలీ, సన్ షైన్ స్కూల్ ప్రిన్సిపాల్ జె. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## హిందువుల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ

**కడ్తాల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** హిందువుల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసింది నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. తన స్వార్థం కోసం కాకుండా హిందూ సమాజం కోసం రాజ్యాలతో ఉద్యమాలు చేసి సమాజ స్థాపనకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోప్రజలు , ప్రజా నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ దేశం-ధర్మం కోసం ప్రాణాలర్పించాడు



శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు

**కొత్తూరు, ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ఆమడపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కొ కన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్ మరియు బిజెపి కొత్తూరు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజ్ చారి ,సీనియర్ నాయకులు బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ మంగలి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు బిజెపి నాయకులు మాట్లాడుతూ, బానిసత్వాన్ని భరించేది లేదని బరిగేసి పోరాడిన మరాఠా యోధుడు, అతి చిన్న వయసులోనే స్వరాజ్య స్వప్నాన్ని సాకారం చేసిన మహావీరుడు, మహిళలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కాపాడిన గొప్ప పరిపాలకుడు దేశం, ధర్మం, ప్రజల సంక్షేమం కోసం ప్రాణాన్నే ఫణంగా పెట్టిన మహనీయుడు, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొత్తూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్, సీనియర్ నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి , తుప్పరా గణేష్, వేణుగోపాల్ చారి, కొత్తూరు మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్, ఏనుగు విజయ్ భాస్కర్ రెడ్డి ,కార్యదర్శులు సురేష్ గౌడ్, శివ నాయక్, శ్రీశైలమప్ప, సతీష్ , ప్రమోద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** చత్రపతి శివాజీ మహారాజుని ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ జిల్లా బౌదిక్ ప్రముఖ సాంబ మల్లేష్ అన్నారు. చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని భజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ గూడెం రమేష్ ఆధ్వర్యం లో గురువారం నాగర్ కూడా చౌరస్తా నుండి షాబాద్ మండల కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాబాద్లో ఆన్మోల్ గార్డెన్లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 17 ఏళ్ల వయస్సులో శివాజీ మొట్ట మొదటి సారిగా యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను



నాగర్ గూడలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందు సంఘాల నాయకులు

చేస్తున్న పని పట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం కలవాడన్నారు. ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు. భారతదేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికీ మంచి లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేశాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగనాథ్, మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, నాయకులు విష్ణువర్ధన్రెడ్డి, సూర్యప్రకాష్ కిట్టు, శ్రీకాంత్, మాణిక్యం, చెన్నయ్య, భజరంగ్ దళ్ నాయకులు, హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలియువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ఆధ్యాత్మికవేత శంకర్రావు జాదవ్ అన్నారు. శివాజీ జయంతిని పురస్కరిం చుకొని మండల పరిధిలోని సర్దార్నగర్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లతహరీష్, ఉపసర్పంచ్ సురేష్, బీజేపీ జిల్లా అధికార ప్రతనిధి శ్రీధర్రెడ్డి, మండల ఆధ్యక్షుడు మాణయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేష్, గ్రామస్తులు అశ్విని, ఉదయ్కుమార్ జాదవ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ధీశాలి, రాజనీతిజ్ఞుడు ఛత్రపతి శివాజీ

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**షాద్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజనీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు ఛత్రపతి శివాజీ అని.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ శివాజీ చౌక్ వద్ద ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్లు సంతోషి బాయ్ చందు, కలంకార్ దిలీప్, బచ్చలి నరేష్, గోపాల్, అదేవిధంగా బిజెపి నేతలు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, ఆరెకటిక సంఘం అధ్యక్షులు నర్సింగ్, నవీన్, ప్రసాద్, అరుణ్, దుర్గేశ్, ప్రకాష్ తదితరులు హాజరై, విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని అందరూ కలిసి ప్రారంభించారు. భారత చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన యోధుడు, రణనీతి నిపుణుడు, న్యాయవంతమైన పరిపాలకుడు. ఆయన జీవితం ధైర్యం, త్యాగం, స్వాతంత్ర్య ఆకాంక్షలకు ప్రతీక అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బ్సస్వ, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, బీజేపీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, అంధె బాబయ్య, విష్ణు వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోషి బాయి చందూలాల్, గోపాల్, కలంకార్ దిలీప్, బచ్చలి నరేష్, స్వరర్ పాషా, శంకర్, మనీష్, సుదర్శన్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ఆరె కటిక సంఘం అధ్యక్షులు నర్సింగ్, నవీన్, ప్రసాద్, సభ్యులు చందులాల్, ప్రకాష్ అరుణ్ కుమార్ దుర్గేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

# క్రీడలకు నావంతు సహకారం అందిస్తా!

**కొందుర్గు ,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గ్రామీణ సాయి క్రీడాకారులు మండల స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎదగాలని క్రీడాకారులందరికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారంనాడు చత్రపతి జయంతి పురస్క రించుకొని కొందుర్గులో చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 12 కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు ఆయన బస్టాండ్ ఆవరణలో గల ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి శివాజీఖ్యాతిని కొనియాడారు. అక్కడి నుండి ఆయన కార్యకర్తలతో కలిసి ర్యాలీగా క్రీడా మైదానానికి చేరుకున్నారు. అక్క డ క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతోపాటు బడి,గుడి తో పాటు ఎలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల కైనా తన వంతు సహాయ సహకారం అందించుటకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చా రు. కొందుర్గు అంటేనే క్రీడల కేంద్రం అని గుర్తింపు వచ్చిందని అన్నారు. క్రీడాకారులకు ఆటలపోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ సర్పంచులు చౌడాపురం ప్రభాకర్,పత్తి శ్రీశైలం చత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షులు తీగలపల్లి శ్రీనివాస్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు బోడంపాటి రవీందర్ రెడ్డి, ఏదిరా రామకృష్ణ, కావలి యాదయ్య,చిప్ప చంద్రశేఖర్, బోరిగా నరేందర్, జగ్గమ్మల గోపాల్, బాబురావు జగదీశ్వర్ గౌడ్, యాదగిరి,బేగరీ నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి గణేష్, పవన్ కళ్యాణ్, శీలం లింగం నవీన్, బి.శీను, కావలి ప్రవీణ్, మద్ది శ్రీకాంత్ తోపాటు యువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# భౌతిక శాస్త్రంలో మండల టాపరుగా నిల్చిన విశ్వనాథ్

**టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అభినందించిన ఎంఇఓ మల్లేశం**

**మోమిన్‌పేట్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భౌతిక శాస్త్రంలో మండల టాపరుగా టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రావడం అభినందనీయం అని ఎంఇఓ మల్లేశం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని అన్నారు. మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్తులకు భౌతిక శాస్త్రంలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. భౌతిక శాస్త్రం టాలెంట్ చేయగా మండల టాపరుగా టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నీలి విశ్వానాథ్ మొదటి బహుమతి అందుకున్నారు. వీరికి ఎంఇఓ చేతుల మీదుగా ప్రశంస పత్రం, ప్రధాన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శంకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



భౌతిక శాస్త్రంలో మండల టాపరుగా నిలిచిన విద్యార్థి నీలి విశ్వానాథ్.

# నీటి వృధా కాకుండా సరఫరా మెరుగుపరచాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** వచ్చే వేసవికాలంలో ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణి పేర్కొన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయ సమావేశపు హాలులో గురువారం ఘట్‌కేసర్, ఎదులాబాద్, పోచారం, నాగారం డివిజన్లకు సంబంధించిన వాటర్‌మ్యాన్‌లతో డిసి నీటి నిర్వహణపై సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా చేపట్టవలసిన చర్యలపై ఆమె పలు సూచనలు చేశారు. నీటిని వృధా కాకుండా లీకేజీలకు తగిన చోట్ల ఎప్పటికప్పుడు మరమ్మత్తు పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు సకాలంలో నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆవమె తెలిపారు. నీటి ట్యాంకులు, సంపులు, బోర్ల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈసమావేశంలో డిఈఈ నరేశ్‌కుమార్, ఏఈలు రవికిరణ్, విశేష్‌నాయక్, సిబ్బందది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటి కమిషనర్ వాణి





శివారెడ్డిగూడలో శివాజీకి నివాళులు అర్పిస్తున్న నాయకులు

## చత్రపతి శివాజీ మహారాజ్‌కు నివాళులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డిగూడలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి నిర్వహించారు. దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ మల్లిఖార్జునస్వామి దేవాలయం ముందు స్థానిక నాయకులు శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాళలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శివాజీ మహారాజ్ మొఘలాయిల దాడులు ఎదుర్కొని హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు కంభం లక్ష్మారెడ్డి, గడిల సంజీవరెడ్డి, నక్క నర్సింగ్‌రావు, ఎం.అంజనేయులు, గడీల ప్రభాకర్‌రెడ్డి, సాల్వేరు రఘు, పొల్గురం మహేందర్, ఎంబి.రాజు, ఎం.రాజ్‌కుమార్, కంది ప్రవీణ్‌కుమార్, దీపక్ ఓంవ్యాస్, రఘు, హరిగోపాల్, సాయిరోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అవుషాపూర్‌లో శివాజీ జయంతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో గురువారం మరాఠా హింధూ సామ్రాజ్య చక్రవర్తి శివాజీ మహారాజ్ 396వ జయంతిని నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం ఆవరణలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాళ వేసి కొబ్బరిరాయలు కొటి నివాళులు అర్పించారు. మొఘల్ చక్రవర్తులను ఓడించి దేశంలో హిందూ సామ్రాజ్య స్థాపనకు శివాజీ అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, సత్యనారాయణ, జిల్లాల ప్రభాకర్‌రెడ్డి, సిహెచ్.మహేశ్, కాసుల వెంకటేశ, మల్లేశ్, జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, కృష్ణయాదవ్, పెద్దోళ్ల సాయిలు, బానుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అవుషాపూర్‌లో శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మచ్చేంధర్‌రెడ్డి తదితరులు

# రోడ్డు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ కెవెల్ఆర్‌నగర్ రోడ్డులో ఆక్రమణలను తొలగించాలని స్థానికులు గురువారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్‌ను కోరారు. కెవెల్ఆర్‌నగర్ 40 అడుగుల రోడ్డుపై పలుచోట్ల ఆక్రమణ చేస్తున్నారని స్థానికులు తెలియజేయడంతో గురువారం ఆమె టిపిఓ విభాగం సిబ్బందితో కలిసి రోడ్డును పరిశీలించి ఆక్రమణలు, సమస్యలను తెలుసుకున్నారు. 40 అడుగుల రోడ్డు వెంట కొందరు షెడ్లు ఏర్పాటు చేసుకొని ఆక్రమిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని దీంతో ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు మాజీ చైర్‌పర్సన్‌కు తెలియజేశారు. రోడ్డు ఆక్రమణదారులతో మాట్లాడిన ఆమె ప్రజలకు ఇబ్బంది కల్గకుండా సమస్యను పరిష్కరించుకోవాలని ఈవిషయమై టిపిఓతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని పావని జంగయ్యాయాదవ్ హామీ ఇచ్చారు. మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌రావు, స్థానికులు బాల్‌రాజ్, వెంకటేశ్‌గౌడ్, లింగం, రాజు, కిరణ్, గోపాల్, మానస, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ఆక్రమణలను పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యాయాదవ్



బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వైద్యఅధికారి కారణ్ గౌడ్

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**బాలికల ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీలో వైద్య అధికారి**

**కుల్కచర్ల,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమై భోజనం అందించాలని మండల వైద్యఅధికారి కారణ్ గౌడ్ సూచించారు.గురువారం మండల పరిధిలోని రాంపుర్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనికి చేశారు. వంట గదిని,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...విద్యారంగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్స్‌పాల్ సబిత, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, అంజునాయక్,ఏఎన్ఎం మంగమ్మ, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**కడ్తాల్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమని కడ్తాల్ ఎంపి ఓ లాలయ్య అన్నారు. కడ్తాలపట్టణంలోని రై తు వే దిక లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణాకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అధి కారులు జావిద్, వెంకట్ రెడ్డి, రమేష్, అల్లాజి తదితరులు పాల్గొన్నారు.





## నర్సరీ పనుల పరిశీలన

**కుల్కచర్ల,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు, ఆహ్లాదకర వాతావరణం కోసం నర్సరీలో మొక్కలు పెంచడం కోసం నర్సరి ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ సూచించారు.గురువారం మండల పరిధిలోని లాల్‌సింగ్ తాండ గ్రామ పంచాయతీలో జరుగుతున్న నర్సరి పనులను పరిశీలించారు.ఈ సందర్బంగా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ..వేగవంతంగా నర్సరి పనులు పూర్తి చేసి నర్సరీని ఆకర్షణీయంగా తయారుచేసిప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



నర్సరి పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

## దివంగత ఉపాధ్యాయురాలి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం



మృతురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

**ధారూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఇటీవల అకాల మరణం చెందిన గడ్డమీది గంగారం యూపిఎస్ పాఠశాల ఎస్జిటి ఉపాధ్యాయురాలు లక్ష్మీ కుటుంబానికి పీఆర్టియూటిఎస్ వికారాబాద్ జిల్లా శాఖ అండగా నిలిచింది. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ ఆధ్వర్యంలో లక్ష్మీ భర్త కిష్టయ్యకు సంఘం సభ్యత్వ ఇ న్సూరెన్స్ కింద లక్ష రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాటా ్లడుతూ, లక్ష్మీమరణం ఉపాధ్యాయలోకానికి తీరని లోటని, అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటన వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం సభ్యులందరికీ ఆపదకాలంలో భీమా సౌకర్యం కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు అండగా ఉండటమే సంఘం ప్రధాన ఉద్దేశమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ధారూరు మండల ప్రధాన కార్యదర్శి కె. మాణిక్యం, గౌరవ అధ్యక్షులు జి. మల్లికార్జున్, వికారాబాద్ అధ్యక్షులు శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, పరిగి మండల అధ్యక్షుడు బుగ్గయ్య, పూడూరు అధ్యక్షుడు శివకుమార్, మోమిన్‌పేట అధ్యక్షుడు అరుణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు రవీందర్ రెడ్డి, గోపాల్, అంజిరెడ్డి, నరసింహులు, యాదగిరి, శ్రీనివాస్, కేదార్నాథ్, కోటిపల్లి గౌరవాధ్యక్షులు శేఖర్, జిల్లా బాధ్యులు శివాని, అశోక్, సత్యం, సుదర్శన్, అరవింద్, నరసింహారాజ్, గోపాల్, ఎల్లప్ప, మండల కార్యవర్గ సభ్యులు సుధాకర్, బుచ్చయ్య, నిజాముద్దీన్, తాజుద్దీన్, యాదయ్య, దివ్య, విజయలక్ష్మి తదితర ఉపాధ్యాయులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి: ఏడిఏ శంకర్ రాథోడ్..

**దుద్యాల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని కొడంగల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ సూచించారు. మండలంలోని దుద్యాల్, ఆలేడు తదితరగ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు తమ తమ రైతు వేదికల్లో అందుబాటులో ఉంటారన్నారు. రిజిస్ట్రేషన్ కొరకై రైతులు ఆధార్ లింక్ కలిగిన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, పట్టా పాసు బుక్ తీసుకెళ్లాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ పథకాలు అనగా పీఎం కిసాన్, రైతు భరోసా వంటివి అమలు సులభతరం అవుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భావన, రేణుక, ఆశ్విని రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడిఏ శంకర్ రాథోడ్